RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 101 | శనివారం 15 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## జనగణన-2027పై కేంద్రం కీలక నోటిఫికేషన్.. తొలిసారిగా సమగ్ర కుల గణన

2 లో..

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు.



### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0

# నిర్వహణకు కేబినెట్ నిర్ణయం

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు
- సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలు
- 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు
- అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు
- వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన
- కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం

2 లో..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈరోజు (శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది.ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది.



### రాహుల్ గాంధీకి ఊరట..

## పరువు నష్టం కేసును కొట్టేసిన సుప్రీం

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో తాజాగా ఊరట దక్కింది. సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి నేరపూరిత పరువు నష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం తాజాగా కొట్టేసింది. ఈ కేసులో లఖ్నవూ మెజిస్ట్రేట్ జారీ చేసిన సమన్లను కోర్టు కొట్టేసింది. ఈ కేసుకు సంబంధించిన ముందస్తు అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదని పేర్కొంది.

2

### నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం

## చేసుకోవద్దు: చీఫ్ జస్టిస్ సూర్యకాంత్



2

నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులపై చర్యలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్ధమైనందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సూర్యకాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకూ, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకునేందుకు వారెవరని ప్రశ్నించారు. 2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా చేర్చుకోవద్దంటూ రాష్ట్ర కౌన్సిల్స్‌ను బీసీఐ ఆదేశించిన విషయం తెలిసిందే. యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది.



## భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దు..

వార్త 2లో

### స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ

## ఫొటో ఎందుకు పెట్టరు?



2

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు.



### కరూర్ తొక్కిసలాట

## బాధితులకు ప్రభుత్వ జాబ్స్.. హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

## 'సీఎం డైరెక్షన్‌తోనే భూముల నిషేధం'..

### ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్,



తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు.భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

### నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు

## మారుతోంది: డీజీపీ ఆనంద్



నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఈరోజు (శుక్రవారం) నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



2

## ఆ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి క్లారిటీ

# జనగణన-2027పై కేంద్రం కీలక నోటిఫికేషన్..

## తొలిసారిగా సమగ్ర కుల గణన

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు.దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు.రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది.

# రాహుల్ గాంధీకి ఊరట.. పరువు నష్టం కేసును కొట్టేసిన సుప్రీం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో తాజాగా ఊరట దక్కింది. సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి నేరుపూరిత పరువు నష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం తాజాగా కొట్టేసింది. ఈ కేసులో లఖ్నవూ మెజిస్ట్రేట్ జారీ చేసిన సమన్లను కోర్టు కొట్టేసింది. ఈ కేసుకు సంబంధించిన ముందస్తు అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదని పేర్కొంది. భారత్ జోడో యాత్ర సందర్భంగా ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదమైన విషయం తెలిసిందే.రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం చెబుతూ నృపేంద్ర పాండే కేసు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. సెక్షన్ 153ఏ కింద కేసు నమోదు కోసం అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్‌ను ఏసీజేఎమ్ తోసిపుచ్చారు. ఈ తీర్పును పిటిషనర్ సెషన్స్ కోర్టులో సవాలు చేయగా న్యాయస్థానం కేసును మళ్లీ మెజిస్ట్రేట్‌కు బదిలీ చేసింది. ఈ క్రమంలో లఖ్నవూ మెజిస్ట్రేట్ రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు. సమన్లను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ హైకోర్టును ఆశ్రయించారు. తమపై క్రిమినల్ చర్యలను కొట్టేయాలని అభ్యర్థించారు. అయితే, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని అలహాబాద్ హైకోర్టు తేల్చి చెప్పింది. సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించింది.ఈ క్రమంలో సుప్రీం కోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీకి తాజాగా ఊరట దక్కింది. సెక్షన్ 153ఏ కింద చర్యలు చేపట్టేందుకు కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతి లేని కారణంగా రాహుల్‌పై దాఖలైన కేసును కొట్టేస్తున్నట్టు పేర్కొంది. అయితే, స్వాతంత్ర సమరయోధుల గురించి ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో చేయొద్దని కూడా సుప్రీం కోర్టు రాహుల్ గాంధీకి స్పష్టం చేసింది.

# కరూర్ తొక్కిసలాట బాధితులకు ప్రభుత్వ జాబ్స్.. హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కరూర్ తొక్కిసలాటలో మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని రద్దు చేస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తాజాగా స్టే విధించింది. దీంతో, తమిళనాడు సీఎం విజయ్‌కు స్వల్ప ఊరట లభించినట్టైంది. ఈ కేసులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్‌లతో కూడిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితులకు నగదు రూపంలో సాయం చేస్తే అభ్యంతరం చెప్పే వారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. కుటుంబంలోని సంపాదన పరుడైన ఒకే ఒక వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యుల్లో ఎవరోకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి అభ్యంతరం చెబుతారా? ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించేందుకు మీరెవరు? అని ప్రశ్నించింది. గతేడాది టీవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో తొక్కిసలాటలో పలువురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీవీకే అధినేత విజయ్ మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ జీవో జారీ చేశారు.అయితే, ఈ జీవోను జులై 27న హైకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 14, 15ను ప్రభుత్వ జీవో ఉల్లంఘిస్తోందని అభిప్రాయపడింది. ప్రతి ప్రభుత్వ విభాగంలో కారుణ్య నియామకాలు ఆశిస్తున్న వారు ఎందరో ఉంటారని ఈ సందర్భంగా హైకోర్టు అభిప్రాయపడింది. వారి అవసరాలను పక్కన పెట్టి కరూర్ తొక్కిసలాట బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ముందుగా ఇవ్వడం సబబు కాదని పేర్కొంది. ఆర్టికల్ 162 ప్రకారం ఈ జీఓ జారీ చేశామన్న ప్రభుత్వ వాదనను సైతం కోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అధికారాలు వినియోగించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల్లో ప్రభుత్వ తప్పిదాలు ఉండే అవకాశం ఉన్నప్పటికీ బాధితులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వని విషయాన్ని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ కేసులో కారుణ్య నియామకాలకు అనుమతిస్తే ఒక ప్రమాదకరమైన ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హైకోర్టు అప్పట్లో పేర్కొంది.

# నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకోవద్దు: చీఫ్ జస్టిస్ సూర్యకాంత్

ఇంటర్నెట్ డెస్క్:

నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులపై చర్యలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్ధమైనందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సూర్యకాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకూ, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకునేందుకు వారెవరని ప్రశ్నించారు.2026 బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా చేర్చుకోవద్దంటూ రాష్ట్ర కౌన్సిల్స్‌ను బీసీఐ ఆదేశించిన విషయం తెలిసిందే. యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఘటనపై విచారణ జరపాలని కూడా యూనివర్సిటీని కోరింది. ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. చివరకు ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది.ఈ పరిణామాలపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. బీసీఐ జోక్యం ఎంతమాత్రం అవసరం లేదని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఇది విద్యార్థులకు, తనకు మధ్య ఉన్న అంశమని స్పష్టం చేశారు. బీసీఐకి ఈ అంశంలో ఎలాంటి నిమిత్తం లేదని అన్నారు. విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉందని కూడా స్పష్టం చేశారు. బీసీఐ అనవసరంగా జోక్యం చేసుకుందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నామని బీసీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను కోర్టు మరో రెండు వారాల పాటు వాయిదా వేసింది.స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా చీఫ్ జస్టిస్‌ను ఆహ్వానించడంపై అభ్యంతరం చెబుతూ యూనివర్సిటీ అధికారులకు సుమారు 450 మంది లేఖ రాయడంతో వివాదం మొదలైంది. పేపర్ లీక్‌పై ఛలో సంసద్ కార్యక్రమంలో విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీం కోర్టు తీరును తప్పుబట్టిన విద్యార్థులు ఈ లేఖను రాశారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు కేబినెట్ నిర్ణయం

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు

సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలు

'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు

అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు

వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన

కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈరోజు (శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది.ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దు..

## ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్ వార్నింగ్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఎన్ఎస్ఏ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చెపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ దోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ దోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు.'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్క్‌నైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. దోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది.

# ఆ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి క్లారిటీ

యాదాద్రి, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిన్న చేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈరోజు (శుక్రవారం) యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు.

### ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలి..

తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# .కులాంతర వివాహం చేసుకునే జంటలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం.

డాక్టర్ అంబేద్కర్ సామాజిక సమగ్రత పథకం ద్వారా 50,000 నుండి 5,00,000 వరకు ఆర్థిక సాయందంపతులతో ఒకరు తప్పనిసరిగా షెడ్యూల్ కులానికి చందినవారై, మరోకరు జనరల్ లేదా ాదీజ అయి ఉండాలి.. ఇద్దరికీ ఇది కచ్చితంగా మొదటి వివాహం అయి ఉండాలి..హిందూ వివాహ చట్టం 1955 లేదా ప్రత్యేక వివాహ చట్టం కింద వివాహం చట్టపరంగా నమోదై ఉండాలి..

వివాహం జరిగిన ఒక సంవత్సరం లోపు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని..

మీ.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు?: ఎంపీ రఘునందన్ రావు..

ఢిల్లీ:

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు.రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశం సందర్భంగా.. ముఖ్యమంత్రి శ్రీ ఎనుములరేవంత్ రెడ్డి గారితో ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మంత్రులు శ్రీమతి శ్రీ కొండా సురేఖ గారు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు తదితర మంత్రులు పాల్గొన్నారు.









ముఖ్యమంత్రి శ్రీ.రేవంత్ రెడ్డి గారి ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చినమాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ గారులి జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో,నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రేపు ఆగస్టు 15 న సంగారెడ్డిలో జరగనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను జన సమికరణను నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో, చర్చించికార్యక్రమాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని డా॥ఏ.చంద్రశేఖర్ గారు నాయకులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లన్న పాటిల్ గారు, పవన్ రాథోడ్ గారు,మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు, మాజీ వైస్ ఛైర్మెన్ ఖాజా గారు మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ...













గోదావరి పుష్కరాలు--2027ను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్‌బాబు అధ్యక్షతన కీలక సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశంలో మంత్రులు అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ

శ్రీమతి కొండా సురేఖ గారు శ్రీపొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగారు, శ్రీతుమ్మల నాగేశ్వర్ రావుగారు, శ్రీపొన్నం ప్రభాకర్ గారు, శ్రీవివేక్ వెంకట స్వామిగారు, శ్రీఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కగారు, ప్రభుత్వ సలహాదారు శ్రీ సుదర్శన్ రెడ్డిగారు, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో చర్చిస్తున్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే – సావిత్రి పూలే దంపతుల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,ఆర్ కృష్ణయ్య గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేష్ యాదవ్ గారు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి వీ నరసింహ మరియు కోమాకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం ఎంతో గర్వకారణం

ఈ రోజు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను మన ప్రియతమ నాయకులు, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం ఎంతో గర్వకారణమని మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్ హెచ్ఎండిఎ గ్రౌండ్స్ లో శ్రీమహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతికొండా సురేఖ గారు ప్రసంగించారు. పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయే గొప్ప ఘట్టమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు



పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజికవేత్త అని, సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్ష, సామాజిక అసమానతలు, అంటరానితనానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని మంత్రి తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య అందించడంతో పాటు, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే ఆశయంతో ఆయన పనిచేశారని పేర్కొన్నారు.ఆ రోజుల్లో మహిళలను విద్యకు దూరంగా ఉంచుతున్న పరిస్థితుల్లో మహిళలు కూడా తప్పనిసరిగా చదువుకోవాలనే గొప్ప ఆలోచనను జ్యోతిరావు పూలే సమాజంలోకి తీసుకువచ్చారని మంత్రి చెప్పారు. తన భార్య సావిత్రీబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది, బాలికలకు విద్య అందించేలా ప్రోత్సహించారని, బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యకు బలమైన పునాది వేశారని తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, వితంతువుల పరిస్థితి మెరుగుదల, మహిళల గౌరవం కోసం పూలే దంపతులు చేసిన కృషి చిరస్మరణీయమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం వారు చేసిన పోరాటం నేటి తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు.బిసిల సంక్షేమం, అభ్యున్నతికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు కూడా బిసిలను సామాజికంగా, రాజకీయంగా,





ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. భారత్ జోడో యాత్రలో ఆయన లక్ష్యాన్ని స్పష్టం చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ గారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బిసిల పక్షపాతులుగా వారి హక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. బిసిలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం సహా అన్ని రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు అందించడంతో పాటు, విద్యార్థుల హాజరు పెంచేందుకు బ్రేక్‌ఫాస్ట్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, పోషకాహారం, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఉన్నతంగా చదువుకుని జీవితంలో ముందుకు సాగాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళా విద్య ద్వారా సాధికారత సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.పేద, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, మహిళా సాధికారత కోసం పూలే దంపతులు చూపిన మార్గంలోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి తెలిపారు. పూలే దంపతుల ఆశయాలను కొనసాగిస్తూ బిసిలకు, అణగారిన వర్గాలకు మరిన్ని అవకాశాలు కల్పించి, వారిని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్ఠించి, వారి సేవలను స్మరించుకునే గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి వేదిక మీదుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. పూలే దంపతుల సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహాలను ఆవిష్కరించడం ద్వారా వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు చేరువ చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ విగ్రహాలు కేవలం మహనీయుల ప్రతిరూపాలు మాత్రమే కాదని, సమానత్వం, విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయానికి ప్రతీకలని మంత్రి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణను మరింత సమగ్రంగా, సమానత్వంతో కూడిన గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

బీజేపీ అధిష్టానం ఈ దేశంలో ఉన్న దళితులకు క్షమాపణలు చెప్పాలి అన్ని డిమాండ్ చేస్తున్న మసానగారి నాగరాజు మాదిగ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ూజ యాసి విభాగం కార్యదర్శి



ూ×జజ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు ప్రసంగించిన వేదికను శుద్ధి చేసిన దీజీూ చర్య దేశంలోని ప్రతి దళితుడి అవమానం

తేదీ: ఆగస్టు 14, 2026

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఆగస్టు 8న జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ూ×జజ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత లిశ్రీ మల్లికార్జున ఖర్గే గారు ప్రసంగించిన అనంతరం, ఆ వేదికను దీజీూకి అనుబంధ సంస్థ అయిన శ్రీరామ్ సేన వారు "శుద్ధి" చేసిన ఘటన లిదేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

ఈ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

అసలు జరిగింది ఏమిటి?

1. ఖర్గే గారు దళిత సమాజానికి చెందినవారు. దేశంలోని అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఒకటైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవిలో ఉన్నారు.
2. ఆయన ప్రసంగించిన తర్వాత ఆ వేదికను గోమూత్రంతో శుద్ధి చేసినట్లు వీడియోలు, ఫోటోలు బయటకు వచ్చాయి.
3. ఖర్గే గారు ఒక కులానికి చెందినవారు కాబట్టి వేదిక అపవిత్రమైంది" అనే భావనతో ఈ చర్యకు పాల్పడ్డారు.

మా ఆవేదన:

ఇది కేవలం ఒక వ్యక్తిని, ఒక పార్టీ అధ్యక్షుడిని అవమానించడం మాత్రమే కాదు.

దేశంలో ఉన్నటువంటి ప్రతి దళిత పౌరుడిని, రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ కలను అవమానించడమే.ఖర్గే గారు రాజ్యసభలో మాట్లాడుతూ "నేను 50 ఏళ్లుగా పార్లమెంట్‌లో ఉన్నాను. నా ఫ్యూడల్ కులం, నేను దళితుడిని అని చెప్పి సానుభూతి పొందాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. కానీ నా ప్రసంగం అయ్యాక వేదికను శుద్ధి చేయడం ద్వారా మీరు అంటరానితనాన్ని మళ్లీ బతికించారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

మా డిమాండ్:

1. లిఈ చర్యకు పాల్పడిన వారిపై ూజ/ూ అట్రాసిటీ నిరోధక చట్టం కింద వెంటనే కేసు నమోదు చేయాలి.
2. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ దీజీూ అధిష్టానం బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.
3. దేశంలో కుల వివక్ష, అంటరానితనం ఇంకా బతికే ఉన్నాయని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.ఒక దళితుడు దేశంలోని అతిపెద్ద పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నా ఇంకా ఇలాంటి వివక్షలు జరుగుతుంటే, సామాన్య దళితుడి పరిస్థితి ఏమిటి? ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి చేసిన పెద్ద ద్రోహం. ప్రజాస్వామ్యనికి వెతిరేకం కాబట్టి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వెంటనే చాటపరమైన చర్యలు తీసుకోవాల్సిన భాద్యత కేంద్ర ప్రభుతమైన బీజేపీ దే దీనికి హోమ్ మంత్రిగారు మరియు ప్రధాన మంత్రివర్యులు నరేందమోడీ గారిది.





గౌరవనీయులైన ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారికి సంఘీభావంగా, హల్ద్వాని ఘటనకు వ్యతిరేకంగా సికింద్రాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు శ్రీ దీపక్ జాన్ గారి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించాముఈ కార్యక్రమం లో అనేకమంది కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగలలో పని చేసే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ‘లుంగీవాలా’ అవమానం




రాజ్యసభలో ఒక ఎంపిని అతని సాంప్రదాయ వేషం మీద ఆధారపడి ‘లుంగీవాలా’ అనడం అనేది కేవలం వ్యక్తిగత అవమానం కాదు. అది భారత రాజ్యాంగం చెప్పే ‘ఏకత్వంలో వైవిధ్యం’ ను తిరస్కరించడం. ప్రతి భాష, ప్రతి వేషం, ప్రతి యాసా భారతీయ సంస్కృతికి సమానమైన భాగం. ఒకటి ‘జాతీయం’, మరొకటి ‘ప్రాంతీయం’ అని చెప్పడం అన్యాయం. ఈ ‘లుంగీవాలా’ ఘటన మళ్లీ ఒక ప్రశ్న వేస్తోంది. భారతదేశం ఒక భాష, ఒక వేషం, ఒక యాసతో నడవదు. అది వేల భాష లు, వేల సంస్కృతుల సమ్మేళనం. ఆ సమ్మేళనాన్ని గౌరవించ కపోతే, ఏకత్వం కేవలం కాగితాల మీదే మిగులుతుంది. ఆగస్టు 12, 2026లో రాజ్యసభలో జరిగిన ఘటన కేవలం ఒక మాట కాదు. అది దశాబ్దాలుగా దక్షిణ భారతీయుల మీద కురిపించబడుతున్న అవమానాల సమూహంలో మరో కొత్త అధ్యాయం. కేరళకు చెందిన సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్‌ను బిజెపి ఎంపి సుస్మితా దేవ్ ‘లుంగీవాలా’ అని అవమానకర రీతిలో హేళనచేసేలా వ్యాఖ్యానించడం దక్షిణాది వేష, భాషా, సంస్కృతులపై దాడి చేసినట్లుగానే భావించవచ్చు. ఎంపి జాన్ బ్రిటాస్ తన సాంప్రదాయ ముండు ధరించి రాజ్యసభలో మాట్లాడుతుండగా ఆ మాట వచ్చింది. బ్రిట్టాస్ స్పష్టంగా చెప్పారు.. నేను గర్వంగా భారతీయుడిని, దక్షిణ భారతీయుడిని, మలయాళిని. మా భాష, సంస్కృతి, వంటకాలు, వేషభాషలు అన్నీ నాకు ప్రియమైనవి. ఇలాంటి అవమానకర చిత్రణలు అంగీకారయోగ్యం కావు. ప్రతిపక్ష ఎంపిలు దోతి ధరించి సంఘీభావం చూపారు. జెపి నడ్డా మేము దాన్ని లుంగీ అనం, దోతి అంటాం అని చెప్పారు. సుస్మితా దేవ్ తాను ఏ రాష్ట్ర వేషాన్నీ అవమానించలేదని చెప్పినా, ఈ మాటల వెనుక ఉన్న అహంకారం దాగలేదు. లుంగీ లేదా ముండు దక్షిణ భారతంలో సాధారణ, గౌరవప్రదమైన సాంప్రదాయ వస్త్రం. జంతర్ మంతర్ నుంచి జార్ఖండ్! కానీ ఉత్తర భారతంలోని కొన్ని వర్గాలకు ఇది ‘తక్కువ’ స్థాయి, ‘మద్రాసీ’ అనే అవమానకర వర్ణనతో ముడిపడి ఉంది. 1960లలో ముంబైలో శివసేన ‘బజావో పుంగి, హటావో లుంగీ’ నినాదంతో దక్షిణ భారతీయులను లక్ష్యం చేసింది. లుంగీ ధరించిన వారిని బయటపెట్టాలనే ఆ నినాదం ఉద్యోగ పోటీతో కలిసి దక్షిణాదివారిని ‘అన్యులు’గా, ‘అనవసరమైనవారు’గా చిత్రీకరించింది. ‘మద్రాసీ’ అనే పదం ఇప్పటికీ ఉత్తర భారతంలో దక్షిణాదివారిని సంబోధించేందుకు వాడుతారు. తమిళులు, తెలుగువారు, కన్నడిగులు, మలయాళీలు అందరినీ ఒకే బుట్టలోవేసి, వారి భాషలను ‘యాండుగుండు’లా, వారి యాసను హాస్యాస్పదంగా చూపే ఈ అవమానకర చిత్రణ ఇంకా బ్రతికే ఉంది. బాలీవుడ్‌లోనూ ఇదే కనిపిస్తుంది.. లుంగీ, ఇడ్లీ–, దోసె, ‘అయ్యో’ అనే మాటలతో దక్షిణాదివారిని కామిక్, తక్కువ స్థాయి పాత్రలుగా చూపడం సాధారణం. ఇంకా లోతుగా చూస్తే, ఈ అసమానతలు భాషా వివాదాల్లోనూ, చర్మవర్ణం మీదనూ కనిపిస్తాయి. 2017లో బిజెపి నాయకుడు తరుణ్ విజయ్ అల్ జజీరా ఇంటర్వ్యూలో మేము జాతివాదులైతే దక్షిణ భారతంతో ఎందుకు జీవిస్తాం? మా చుట్టూ నల్లవారు ఉన్నారు అని అన్నారు. దక్షిణ భారతీయులను ‘నల్లవారు’గా చిత్రీకరించి, ‘మేము’ వారితో జీవిస్తున్నామనే ఆ మాట దేశవ్యాప్తంగా ఆగ్రహం రేపింది. ఆయన తర్వాత క్షమాపణ చెప్పినా, ఆ మాటల్లోని అహంకారం, ‘మేము’, ‘వారు’ అనే విభజన స్పష్టమైంది. హిందీని దక్షిణ భారతం మీద బలవంతంగా రుద్దే ప్రయత్నాలు కొత్తవి కావు. 1937లో మద్రాస్ ప్రెసిడెన్సీలో సి. రాజగోపాలాచారి ప్రభుత్వం పాఠశాలల్లో హిందీని నిర్బంధం చేయడంతో తీవ్ర వ్యతిరేకత చెలరేగింది. పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం బలపడింది. 1965లో హిందీని ఏకైక అధికార భాషగా చేయాలనే ప్రయత్నం తమిళనాడును మరోసారి అగ్నిలోకి నెట్టింది. విద్యార్థులు వీధుల్లోకి దిగారు, స్వయం దహనాలు జరిగాయి, రక్తపాతం చోటుచేసుకుంది. ఆ ఉద్యమం ఫలితంగానే ఆంగ్లం కొనసాగింపు పొందింది. అయినా ఈ రోజు కూడా జాతీయ విద్యా విధానం ద్వారా మూడు భాషల ఫార్ములా పేరుతో హిందీని దక్షిణ రాష్ట్రాల మీద రుద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఉత్తరాదివారు దక్షిణ భాషలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని, కానీ దక్షిణాదివారు హిందీ నేర్చుకోవాలనే అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వైఖరికి కారణాలు లోతైనవి. భారత రాజధాని ఉత్తరంలో ఉండటం, హిందీ బెల్ట్‌లోని జనాభా బలం, పాలనా యంత్రాంగంలో ఉత్తర ప్రాతినిధ్యం – ఇవన్నీ ఒక రకమైన సాంస్కృతిక ఆధిపత్యాన్ని సృష్టించాయి. దక్షిణ భారతం విద్య, ఆర్థికాభివృద్ధి, సామాజిక సూచికల్లో ముందుండినా, ‘జాతీయ’ సంస్కృతి, ‘జాతీయ’ భాష, ‘జాతీయ’ వేషం అనేవి ఉత్తర కేంద్రీకృతంగా నిర్వచించబడుతున్నాయి. అంబేద్కర్, రాజాజీ వంటి నాయకులు గతంలోనే ఉత్తర– దక్షిణ విభజన ప్రమాదం గురించి హెచ్చరించారు. ఉత్తరం సంప్రదాయవాదం, దక్షిణం ప్రగతిశీలత అనే తేడాలు ఉన్నాయని అంబేద్కర్ రాశారు. ఈ అసమానతలు రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా కొనసాగుతున్నాయి.
రాజ్యసభలో ఒక ఎంపిని అతని సాంప్రదాయ వేషం మీద ఆధారపడి ‘లుంగీవాలా’ అనడం అనేది కేవలం వ్యక్తిగత అవమానం కాదు. అది భారత రాజ్యాంగం చెప్పే ‘ఏకత్వంలో వైవిధ్యం’ ను తిరస్కరించడం. ప్రతి భాష, ప్రతి వేషం, ప్రతి యాసా భారతీయ సంస్కృతికి సమానమైన భాగం. ఒకటి ‘జాతీయం’, మరొకటి ‘ప్రాంతీయం’ అని చెప్పడం అన్యాయం. ఈ ‘లుంగీవాలా’ ఘటన మళ్లీ ఒక ప్రశ్న వేస్తోంది. భారతదేశం ఒక భాష, ఒక వేషం, ఒక యాసతో నడవదు. అది వేల భాషలు, వేల సంస్కృతుల సమ్మేళనం. ఆ సమ్మేళనాన్ని గౌరవించకపోతే, ఏకత్వం కేవలం కాగితాల మీదే మిగులుతుంది. జాన్ బ్రిట్టాస్ చెప్పినట్లు మనం గర్వంగా మలయాళీగా, తెలుగువాడిగా, తమిళుడిగా, కన్నడిగుడిగా ఉండాలి. కానీ ఒకరిని మరొకరి సంస్కృతి మీద ఆధారపడి అవమానించకూడదు.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,




అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – ‘మిత్ర మండలి’ అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ముం% – ‘మిత్ర మండలి’ అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# జలాల్‌పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.



మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్పు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి ఆదేశాల మేరకు ఈరోజు పేరపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల ఎల్లమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేయడం జరిగింది.



ఈ రోజు అనగా 14-08-2026 శుక్రవారం సూర్యాపేట ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మన యూనియన్ సీనియర్ టెక్నీషియన్ అన్న శ్రీ-ూ. కరుణాకర్ రెడ్డి అన్న గారి మాతృమూర్తి అమ్మ పద్మావతి అమ్మ గారు తీవ్ర రక్త హీనత (4%) తో బాధపడుతున్నారని, మన యూనియన్ టెక్నీషియన్ అన్న ూ. కరుణాకర్ రెడ్డి అన్న గారు ఈ రక్తహీనత విషయం చెప్పిన వెంటనే వెల్లి రక్తదానం చేసిన సూర్యాపేట ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం గారు.




అందరం బాగుండాలి, అందరి ఆరోగ్యం బాగుండాలి.

జలాల్‌పూర్: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుండ్ల సుధాకర్ దాతగా అందించిన షూస్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులు సంప్రదాయ స్వాగత నృత్యంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా కాజీపేట నుండి యావ పూర్ వరకు వచ్చిన బిటి రోడ్డు జలాల్ పూర్ మీదగా పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి షూస్ అందించిన దాత గుండ్ల సుధాకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు విద్యార్థులకు, పేదలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.













మాసనగారి నాగరాజు మాదిగ.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ూజ విభాగం కార్యదర్శి.
ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం.
జై కాంగ్రెస్ జై భీమ్ జై భారత్

## రామలింగంపల్లిలో సీసీ కెమెరాలు, మహిళా సంఘం భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో (జూ=) నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, అలాగే నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా వివరాలను గుర్తించడం, బాధ్యులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ప్రజలు కూడా మరింత భద్రతా భావంతో ఉండేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా సంఘం భవనం గ్రామంలోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారతకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీర్ల అయిలయ్య గారు సూచించారు. గ్రామాల్లో మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల భద్రత, మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వివిధ నిధులతో అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పేర్కొన్నారు.









## బొమ్మలరామారం మండలం రంగపూర్ గ్రామ సమీపంలోని టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆకస్మిక తనిఖీ-

కంపెనీలో భారీగా నిల్వ ఉన్న టైర్లను, అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించిన బీర్ల అయిలయ్య కనీస భద్రతా జాగ్రత్తలు లేకుండా కార్మికులు పనిచేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కంపెనీ నిర్వహణకు అనుమతులు ఉన్నాయా? లేదా? అనే పూర్తి సమాచారాన్ని రెండు, మూడు రోజుల్లో అందించాలని అధికారులను ఆదేశం సరైన అనుమతులు లేకుండా కంపెనీ నిర్వహిస్తున్నట్లు తేలితే కంపెనీని మూసివేసేందుకు చర్యలు చేపడతామని బీర్ల అయిలయ్య స్పష్టం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే కంపెనీ వల్ల ప్రజలకు ఇబ్బందులు, కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయా అనే అంశంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశం. నిబంధనలు, అనుమతులు ఉల్లంఘించినట్లు తేలితే ఎలాంటి ఆలస్యం లేకుండా కంపెనీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన ప్రజల ఆరోగ్యం, భద్రతకు ముప్పు కలిగించే పరిశ్రమల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.








పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి తేదీ: 15-08-2026 - కార్యక్రమ వివరాలు..




ఆహ్వానం
80వ స్వాతంత్ర్య దినోత్సవం
మన భారత స్వాతంత్ర్య సమరయోధుల
త్యాగ ఫలితమైన మన భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని
కలిసి ఘనంగా జరుపుకుందాం.
తేది: 15 ఆగస్టు 2026 (శనివారం) సమయం: ఉదయం 7:30 గంటలకు
స్థలం: గ్రామ పంచాయతీ కార్యాలయం, మన గ్రామం,మన నార్కెట్ పల్లి.
స్వాతంత్ర్య భారతం... సమగ్రాభివృద్ధి భారతం...
స్వదేశీ -- స్వాభిమానం -- సమైక్యత
ఆహ్వానించేవారు జేరిపోతుల భరత్ కుమార్
మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బి నార్కెట్ పల్లి











నకిరేకల్ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారుఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే గారు వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం వంటి పథకాల ద్వారా విద్యను అందరికీ చేరవేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ?డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో 60 శాతం దళితులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం.......

**మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు రుణపడి ఉంటాం......**

**?మంత్రి ఉత్తమ్ దంపతులకు దళిత కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటాయి.....**

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు......**

? కోదాడ పట్టణంలో పేదలకు మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో 60 శాతం ఇళ్లను దళిత కుటుంబాలకే అందజేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంటిపులి వెంకటేష్ లు అన్నారు. 34వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు ఆధ్వర్యంలో శుక్రవారం బాలాజీ నగర్ లో లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. మంత్రి, ఎమ్మెల్యే చొరవతోనే కోదాడలో వందలాది పేద కుటుంబాలకు ఇళ్లు దక్కాయని కొనియాడారు.నిరుపేద దళిత కుటుంబాలకు పెద్దపీట వేసిన మంత్రి ఉత్తమ్-పద్మావతి రెడ్డి దంపతులకు దళితులు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగూరి గోపి ,మాలోతు చైతన్య నాయక్, ఏసు పాదం , జిల్లేపల్లి నాగేశ్వరరావు, వంటి పులి శ్రీనివాస్ ,కాంపాటి పుల్లయ్య ,కుడుముల శ్రీను, ఏర్పుల శ్రావణ్, సిద్దెల రాంబాబు ,పగిడిపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు...........

# పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నియోజకవర్గంలోని కనకదుర్గ ఆలయాలను దర్శించుకున్నారు.









ముందుగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, అమ్మవారి కృపా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. శ్రావణ మాసంలో అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఆలయ నిర్వాహకులు చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు,సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆక్సిజన్ మిషన్ అందజేసిన బీర్ల అనిత గారు.



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన తండ్ర పరుశు రాములు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, వారి సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారు మానవతా దృక్పథంతో స్పందించారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు అత్యవసరంగా అవసరమైన సుమారు రూ.25 వేల విలువైన ఆక్సిజన్ మిషన్‌ను బీర్ల అనిత గారు అందజేశారు. ఈ సందర్భంగా పరుశురాములు మాట్లాడుతూ, తన సతీమణి అనారోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని ఆక్సిజన్ మిషన్ అందజేసిన బీర్ల అయిలయ్య గారికి, బీర్ల అనిత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహాయం తమ కుటుంబానికి ఎంతో అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అనిత గారు మాట్లాడుతూ, బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, ప్రజలకు ఎప్పుడు, ఎక్కడ ఆపద వచ్చినా వారికి అండగా నిలిచేందుకు ముందుంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం ద్వారా వారి కష్టాల్లో భాగస్వామ్యం కావడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్‌పై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# భట్టికి ఘనంగా స్వాగతం పలికిన గడ్డం శ్రీనివాస్

అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని మన రాష్ట్రం వచ్చిన సందర్భంగా




తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్వగతం పలికిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ టీపీసీసీ వైస్ చైర్మన్ ఎస్సీ విభాగం మరియు అయాన మిత్ర భ్రుంధం సభ్యులు రాహుల్ కదం , వెంకటేష్ , మహేష్ మిగతా సభ్యులు
జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్ జై భట్టి అన్నా




# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు గారి తేది: 15.08.2026 శని వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 7.30గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తిరుమలగిరి నందు 80 వ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ????జాతీయ పతా కావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.
2. ఉదయం 9.00 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తుంగతుర్తి యందు 80వ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు , గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ూవీజ, ౢూజూ చైర్మన్ లు ,డైరెక్టర్లు, ×చీఖజ, సేవాదళ్, చీూఖ×, ౢూజ×ూూ వీజుణ×ూ గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంథాలయం చైర్మన్లు,అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ఁ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.
తదుపరి వివరాలు పర్యటన అనంతరం






# యూనిఫామ్‌లు, 'సీఎం కిట్లు' వెంటనే ఇవ్వాలి.. లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం:

### జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ హెచ్చరిక

**నల్లగొండ, ఆగస్టు 14 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ ఆరోపించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ పండుగ వేడుకలు జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాత దుస్తులతోనే జెండా వందన





కార్యక్రమానికి హాజరయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యూనిఫామ్‌ల రంగులు, నమూనాలను మార్చినట్లు ప్రకటించినా, కొత్త దుస్తులు ఇప్పటివరకు పాఠశాలలకు చేరలేదని తెలిపారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తొమ్మిది రకాల నాణ్యమైన వస్తువులతో 'సీఎం కిట్' అందిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు వాటి పంపిణీపై స్పష్టత లేదని జనార్దన్‌గౌడ్ అన్నారు. విద్యార్థుల అవసరాల కోసం నిధులు కేటాయించకుండా ప్రచారానికే పరిమితం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని చెబుతూ, క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు, 'సీఎం కిట్లు' అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులను సమీకరించి నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడితో పాటు విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ యోజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనంత నాగరాజుగౌడ్, విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి రామన్నగౌడ్, సతీష్, నాగరాజు, మహేష్, శివ, పృథ్వీరాజ్, రవి, తరుణ్, రాజు పాల్గొన్నారు.





"నకిరేకల్ మున్సిపాలిటీ" 15వ వార్డు మాజీ కౌన్సిలర్ యాసారపు వెంకన్నగారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన..!! ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు..




# ప్రజా సంక్షేమ పథకాలు గ్రామాభివృద్ధికి దోహదపడాలి

### అధికారుల సమన్వయంతోనే మండల, గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ/దేవరకొండ, ఆగస్టు 14 (అన్వేషణేత్రం ప్రతినిధి): ప్రజలకు చేరుతున్న ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకం గ్రామాల అభివృద్ధికి దోహదపడేలా అధికారులు పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. మండల స్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనితీరు, గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, వ్యవసాయం, ఉద్యానవనం, పౌరసరఫరాలు, ఉపాధి హామీ, విద్య, వైద్యారోగ్యం, మహిళా శిశు సంక్షేమం, విద్యుత్, మిషన్ భగీరథ, నీటిపారుదల, గిరిజన సంక్షేమం తదితర శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. గ్రామపంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాలు, గ్రామీణ రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధితో పాటు శాశ్వత ఆస్తులు: వీబీగ్రామ్జీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి కల్పించడంతోపాటు ప్రజలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులు సమకూరేలా పనులను ఎంపిక






చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చెరువుల్లో పూడికతీత, కాలువల అభివృద్ధి, మొక్కల పెంపకం, గ్రామీణ రహదారుల నిర్మాణం, ఇతర అవసరమైన పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పంటల సాగుపై వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సూచనలు అందించాలని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ సక్రమంగా అందేలా పౌరసరఫరాల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశాలు కార్యరూపం దాల్చాలి: "మండల కార్యాలయాల్లో జరిగే సమీక్షలు కేవలం సమావేశాలకే పరిమితం కాకూడదు. తీసుకున్న నిర్ణయాలు గ్రామస్థాయిలో అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే సమీక్ష సమావేశాల అసలు ఉద్దేశం" అని బాలు నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ప్రతి గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడంతోపాటు ప్రజల నుంచి వచ్చే సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. "దేవరకొండ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం అందాలి. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడాలి. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది" అని బాలు నాయక్ తెలిపారు. సమావేశంలో ఆర్డీవో, డీఎల్పీవో, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోకాళ్ల అరుగుదలను నిర్లక్ష్యం చేస్తే కదలికలకు కష్టం: డాక్టర్ సాయి దినేష్ తాటికొండ

**నల్లగొండ, ఆగస్టు 14 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

వయసు పెరుగుతున్న కొద్దీ మోకాళ్ల నొప్పి సహజమేనని భావించి చాలామంది దానిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే మోకాలి కీళ్ల అరుగుదలతో వచ్చే ఆస్టియో ఆర్థరైటిస్ కేవలం నొప్పికి పరిమితమయ్యే సమస్య కాదు. క్రమంగా కదలికలను తగ్గించి, చివరకు రోజువారీ పనులకు కూడా ఇతరులపై ఆధారపడే పరిస్థితికి తీసుకెళ్లవచ్చని యశోద ఆసుపత్రి, సికింద్రాబాద్ కన్సల్టెంట్ ఎముకల శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ సాయి దినేష్ తాటికొండ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. తొలిదశలో మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం, కుర్చీలోంచి లేవడం వంటి పనుల్లో ఇబ్బందులు కనిపిస్తాయని చెప్పారు. నేలపై కూర్చోవడం, ఆలయానికి వెళ్లడం, షాపింగ్, ప్రయాణం వంటి సాధారణ కార్యకలాపాలు కూడా క్రమంగా భారంగా మారుతాయని వివరించారు. సమస్య ముదిరితే వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్ర జీవనంపై ప్రభావం పడుతుందని




పేర్కొన్నారు. తొలిదశలోనే నియంత్రణ సాధ్యం: మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్న ప్రతి ఒక్కరికీ శస్త్రచికిత్స అవసరం లేదని డాక్టర్ సాయి దినేష్ స్పష్టం చేశారు. వ్యాధి తీవ్రతను బట్టి బరువును నియంత్రించుకోవడం, క్రమబద్ధమైన వ్యాయామం, కదలికల శిక్షణ, మందులు తదితర సంప్రదాయ చికిత్సలతో నొప్పిని తగ్గించి మోకాలి పనితీరును మెరుగుపరచవచ్చన్నారు. ఎంపిక చేసిన కొన్ని సందర్భాల్లో సూది ద్వారా ఇచ్చే చికిత్సలు, ఇతర నొప్పి నివారణ విధానాలు కూడా ఉపశమనం కలిగించవచ్చని తెలిపారు. సరైన సమయంలో శస్త్రచికిత్స: ఆర్థరైటిస్ తీవ్రంగా మారి నొప్పి రోజువారీ జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నప్పుడు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను పరిగణించవచ్చన్నారు. అయితే తీవ్రమైన నొప్పి ఉన్న ప్రతి ఒక్కరికీ వెంటనే శస్త్రచికిత్స అవసరం లేదని, అదే సమయంలో అవసరమైన రోగులు ఏళ్ల తరబడి వాయిదా వేయడం కూడా సముచితం కాదని చెప్పారు. చికిత్స ఎంపిక రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రత, కదలికలపై దాని ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఉండాలని సూచించారు. ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స లక్ష్యం కేవలం కీళ్ల రూపాన్ని మార్చడం కాదని, రోగి సాధారణ జీవనాన్ని తిరిగి పొందేలా చేయడమేనని డాక్టర్ సాయి దినేష్ తెలిపారు. నొప్పి లేకుండా నడవడం, మెట్లు ఎక్కడం, కుటుంబ సభ్యులతో ప్రయాణించడం, రోజువారీ పనులను ఇతరుల సహాయం లేకుండా చేసుకోవడం వంటి స్వేచ్ఛను తిరిగి అందించడమే చికిత్స ప్రధాన ఉద్దేశమన్నారు. మోకాళ్ల నొప్పిని వయసు పెరగడంలో సహజ పరిణామంగా కొట్టిపారేయవద్దని సూచించారు. నడవడం, మెట్లు ఎక్కడం, కూర్చోవడం, నిలబడడం లేదా ప్రయాణం చేయడంలో ఇబ్బందులు ఎదురైతే ఎముకల వైద్య నిపుణుడిని సంప్రదించి సరైన కారణాన్ని నిర్ధారించుకోవాలని చెప్పారు. సకాలంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కారణంగా కోల్పోయిన కదలిక స్వేచ్ఛను సాధ్యమైనంతవరకు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

## అవయవదానంతో ప్రాణదానం

### మరణానంతరం దేహం, అవయవాలతో మరెందరికో పునర్జీవనం.. ప్రజల్లో అవగాహన పెరగాలి: డా. సీతా మహాలక్ష్మి

**నల్లగొండ, ఆగస్టు 14 ( అన్వేషణేత్రం ప్రతినిధి ) :**

ఒక కుటుంబంలో విషాదం చోటుచేసుకున్న వేళ అవయవదానం ద్వారా మరో కుటుంబంలో ఆశాకిరణం వెలుగుతుందని సౌత్ ఇండియన్ ఆర్గన్ అండ్ బాడీ డొనేషన్ (స్పెక్ట్) చైర్‌పర్సన్ డా. గూడూరు సీతా మహాలక్ష్మి అన్నారు. శరీర, అవయవ, నేత్ర, రక్తదానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అడ్వకేట్ లోడంగి గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత శరీర, అవయవదాతల సంఘం జాతీయ సమన్వయకర్త ఎల్.వి. కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, డా. గూడూరు సీతా మహాలక్ష్మి ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ.. మెదడు పనిచేయని స్థితిలో ఉన్న వ్యక్తుల కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలోనూ మానవతా దృక్పథంతో అవయవదానానికి ముందుకు రావడం






అభినందనీయమన్నారు. ఒకరి మరణం పలువురికి పునర్జీవనం కల్పించే అవకాశంగా మారుతుందని పేర్కొన్నారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించి మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. "వైద్య రంగ పరిశోధనలకు నా దేహం ఉపయోగపడాలి. కట్టెలపై కాల్చడం, పూడ్చిపెట్టడం మాత్రమే కాదు.. మరణానంతరం కూడా నా దేహం సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన ప్రజల్లో రావాలి" అని సీతా మహాలక్ష్మి అన్నారు. శరీరదానం ద్వారా వైద్య విద్యార్థుల అధ్యయనంతోపాటు వైద్య పరిశోధనలకు అమూల్యమైన సహకారం అందించవచ్చని తెలిపారు. మనిషి జీవించి ఉన్నప్పుడు చేసే సేవలతో పాటు, మరణానంతరం కూడా తన దేహం, అవయవాలు ఇతరులకు ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవడం గొప్ప మానవతా దృక్పథమని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడవచ్చని, మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని తెలిపారు. విద్యాదానం ద్వారా నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవాలని సూచించారు. గత రెండున్నర దశాబ్దాలుగా శరీర, అవయవదానాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ మానవతా ఉద్యమానికి ప్రభుత్వాల ప్రోత్సాహం కూడా అవసరమని పేర్కొన్నారు. అవయవదాత కుటుంబాల మానవత్వం సమాజానికి ఆదర్శమని, అలాంటి కుటుంబాలను ప్రభుత్వాలు మరింతగా ప్రోత్సహించి, గౌరవించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరాజు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, జాతీయ సమన్వయకర్త సొంటె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి విజయ్‌భాస్కర్, సహ సమన్వయకర్త పి.ఎస్.ఎం. కెజియ, వాణిజ్యశాస్త్ర విభాగం కార్యక్రమ ఇన్‌చార్జి డా. కె. సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విద్వేష రాజకీయాలు దేశానికి ప్రమాదకరం

### నల్గొండలో కాంగ్రెస్ సత్యాగ్రహ ర్యాలీ

నల్లగొండ, ఆగస్టు 14 (అన్వేషణేత్రం ప్రతినిధి): బీజేపీ అనుసరిస్తున్న కుల, మత విద్వేష రాజకీయాలు దేశ సమైక్యతకు ప్రమాదకరమని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు నల్గొండ పట్టణంలో శుక్రవారం సత్యాగ్రహ ర్యాలీ నిర్వహించారు. క్లాక్‌టవర్ నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ, ఇటీవల ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో రాంలీలా మైదానంలో జరిగిన సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మసీదులు, దేవాలయాలు, చిన్న దుకాణాల సముదాయాల బాధితులకు అండగా నిలిచి బీజేపీ విధానాలను ప్రశ్నించారని తెలిపారు. అనంతరం అదే మైదానాన్ని బీజేపీ ఆధ్వర్యంలో 'శుద్ధీకరణ' పేరుతో పాలు, నీటితో శుభ్రం చేయడం ఆ పార్టీ విభజన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దేశంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే పరిస్థితులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న బీజేపీ నాయకత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, మండల అధ్యక్షులు చింత ధనుంజయ్, ఎడ్ల ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ముంతాజ్ అలీ, ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్‌రెడ్డి, పోసిరెడ్డి సంతోష్‌రెడ్డి, దొండ రమేష్, జిల్లా కార్యదర్శులు చర్లపల్లి గౌతమ్, దంనూరి అశోక్, మూచపోతుల శ్రీనివాస్, మధు ప్రసాద్, కాటం వెంకన్న, వేముల గోపీనాథ్, వవిల్ల దేవదాస్, జమ్మూ అశోక్, తోటకూరి పరశురాములు, కుర్పాటి గణేష్, గుడిపల్లి మహేశ్, బోడ అరుణ్, మట్టపల్లి నాగరాజు, బలం మహేష్, ఎండీ అజీజ్, ఎండీ ఫిరోజ్‌ఖాన్, మధసు నరసింహ, బింగి మహేష్, గోలి అరవింద్, నాగార్జున, బోడ విజయ్, సూర ఆంజనేయులు, కత్తుల గణేష్, అనిల్‌కుమార్, పులెంల సందీప్, రాజు, కేసని రాజు, కంపసాటి శ్రీనివాస్ యాదవ్, యాదగిరి, మల్లేష్, రాజేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





# కుల్‌దీప్ కు తుది జట్టులో స్థిరత్వం కల్పించాలి

## టీమిండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తీక్ సూచన

భారత స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ సరిగ్గా ఉపయోగించుకోవట్లేదనే ఆందోళన మాజీ క్రికెటర్లలో తీవ్రమవుతోంది. 15 మందిలో ఉంటున్నప్పటికీ అతడికి తుది జట్టులో మాత్రం ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లోనూ అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు కుల్‌దీప్‌ను ఉద్దేశించి.. టీమిండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ, ద్రవిడ్ హయాంలో కుల్‌దీప్‌ను ఒక అసలైన మ్యాచ్ విన్నర్‌గా చూస్తూ పూర్తి స్వేచ్ఛ, భరోసా ఇచ్చారని గుర్తు చేశాడు. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం అదే బాటలో ఈ స్పిన్నర్ విషయంలో అలాంటి నిర్ణయాలే తీసుకోవాలని హితవు పలికాడు. కాగా రాహుల్ ద్రవిడ్ కోచింగ్ హయాంలో (2021 నవంబర్ నుంచి 2024 జూన్ వరకు) కుల్‌దీప్ అన్ని ఫార్మాట్లలో కలిపి నెలకు సగటున 2 మ్యాచ్‌ల చొప్పున 60 మ్యాచ్‌లు ఆడాడు. అయితే గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ సగటు నెలకు 1.5 మ్యాచ్‌లకు (38 మ్యాచ్‌లు) పడిపోయింది. ముఖ్యంగా ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కుల్‌దీప్‌ను కాదని నలుగురు పేసర్లతో బరిలోకి దిగడం అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. కుల్‌దీప్ పట్ల ప్రస్తుత మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా తన యూట్యూబ్ ఛానెల్‌లో బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. గంభీర్ హయాంలో బౌలింగ్ పదును కంటే బ్యాటింగ్ డెప్త్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంపై మురళీ కార్తీక్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. టెస్టు మ్యాచ్ గెలవాలంటే ప్రత్యర్థి 20 వికెట్లు తీయడం అత్యంత కీలకమని వ్యాఖ్యానించాడు. కేవలం బ్యాటింగ్ డెప్త్ కోసం బౌలింగ్‌ను బలహీనపర్చకూడదని పేర్కొన్నాడు. కుల్‌దీప్ బ్యాట్‌తో ఏమీ అసమర్థుడు కాదని, నైట్‌వాచ్‌మన్‌గా ఎన్నోసార్లు ఎక్కువ సేపు క్రీజులో నిలబడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశాడు. జడేజా, అశ్విన్ వలె భారీ హిట్టింగ్ చేయలేకపోయినా, ఒక ప్రామాణిక స్పిన్ బౌలర్‌గా ప్రపంచంలో ఎక్కడైనా వికెట్లు తీయగల సత్తా కుల్‌దీప్‌కు ఉందని కొనియాడాడు. తుది జట్టులో తన స్థానం ఖాయమనే భరోసా కల్పించినపుడే ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని ఈ సందర్భంగా మురళీ కార్తిక్ చెప్పుకొచ్చాడు.



# భారత్-అఫ్గాన్ టీ20 షెడ్యూల్ విడుదల

భారత్, అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య మరో రసవత్తర సమరానికి రంగం సిద్ధమైంది. అఫ్గానిస్థాన్ హోస్ట్ చేసే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఢిల్లీలోని ప్రతిష్టాత్మక అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం ఆతిథ్యమివ్వనుందని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ సంయుక్తంగా వెల్లడించాయి. సెప్టెంబర్ 13న తొలి టీ20, సెప్టెంబర్ 15న రెండో టీ20, సెప్టెంబర్ 17న మూడో టీ20 మ్యాచ్‌లు ఒకే వేదికపై జరగనున్నాయి. అఫ్గానిస్థాన్ తమ స్వదేశీ సిరీస్‌లను భారత్, యూఏఈలలో ఆడుతున్న నేపథ్యంలో, ఈ ద్వైపాక్షిక సిరీస్‌కు భారత్‌నే హోస్ట్ వేదికగా ఎంచుకుంది. అఫ్గానిస్థాన్‌లో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెలిపారు. నాణ్యమైన ప్రత్యర్థి జట్లతో ద్వైపాక్షిక మ్యాచ్‌లు ఆడటం వల్ల అఫ్గాన్ ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయిలో విలువైన అనుభవం లభిస్తుందని పేర్కొన్నారు. భారత అభిమానుల్లో అఫ్గాన్ ఆటగాళ్లకు ఉన్న ఆదరణ ఇరు దేశాల క్రికెట్ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్నారు. 2018లో అఫ్గాన్ తొలి చారిత్రక టెస్టుకు ఆతిథ్యమిచ్చిన భారత్, ఇటీవలే జూన్‌లో టెస్ట్, వన్డే సిరీస్‌లను నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ఈ సిరీస్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఇరు జట్లకు అత్యుత్తమ వసతులు కల్పిస్తామని, ఢిల్లీ క్రికెట్ అభిమానులకు ఈ మూడు టీ20 మ్యాచ్‌లు సరికొత్త వినోదాన్ని అందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సిరీస్ అఫ్గానిస్థాన్ క్రికెట్‌కు ఎంతో కీలకమని ఏసీబీ చైర్మన్ మిర్వైస్ అష్రఫ్ పేర్కొన్నారు. బీసీసీఐతో ఉన్న దీర్ఘకాలిక సంబంధాల్లో ఇది మరో కీలక ముందడుగు అని, భారత్ వేదికగా ఈ సిరీస్ నిర్వహించడం ద్వారా వాణిజ్య, సాంకేతిక, క్రీడా రంగాల్లో తమకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కాగా బీసీసీఐ, ఏసీబీ ప్రకటనతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు షాక్ తగిలినట్లయింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

## జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



# ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా నటి సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు.

# 4న వస్తోన్న క్రైమ్ థ్రిల్లర్ మీర్జాపూర్ మూవీ

భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. 'సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు? కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువలతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434